సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
సోమవారం 31 మార్చి
2025 పేజీలు 03

ఆదిలాబాద్
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్

జిల్లాకేంద్రంలో ఘనంగా విశ్వస నామ సంవత్సర ఉగాది వేడుకలు

- వేడుకల్లో భాగంగా జానపద జాతర

నిర్మల్ ,మార్చి 30, సూర్య మేజర్ న్యూస్.

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శ్రీ విశ్వస నామ

సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా జానపద జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక జానపద పాటలు నృత్యాలు విశేషంగా అలరించాయి. రేలారే రేలా ఫెమ్ రవి బృందం ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాదిపండుగఅని,షడ్రుచులతో పండుగను జరుపుకుంటారని అన్నారు.

ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విశ్వవసు నామ సంవత్సర వేడుకలు

- పచ్చడి వితరణలో ముధోల్ సీఐ మల్లేష్,నాయకులు

ముధోల్:30 మార్చ్,సూర్య మేజర్ న్యూస్

విశ్వవాసు నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన ప్రయాణ ప్రాంగణంలో ముధోల్ ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేశారు. సీఐ మల్లేష్ ,ఎస్సై సంజీవ్,ముధోల్ మండల నాయకులు ముఖ్య అతిథులుగా వచ్చి ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకరికొకరు తెలుగునామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పచ్చడి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు రుచుల కలయికతో పచ్చడి ఎలా స్వీకరిస్తామో సుఖ,దుఃఖాలు,మంచి చెడుల సందర్భాలలో ఒకరికొకరు అండగా ఉంటూ కలిసిమెలిసి ఉంటూ ఐక్యతను చూపాలని సూచించారు. ఉగాది పండుగ ఏ ఒక్క సమాజానికో సంబందించింది కాదని ప్రకృతి పండుగ పేర్కొన్నారు. ఈ ప్రకృతి పండుగైన నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు ,సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేసిన ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చాత రాజు దుర్గాప్రసాద్ ,గౌరవ అధ్యక్షులు ఆకుల మురళి గౌడ్, సునీల్, పవన్ జాదవ్, నాగేష్ యాదవ్, పంచాల్ నాగేష్, రాహుల్, విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, తిరుపతి గౌడ్, గంగారెడ్డి, శరత్, జరికోటు సుభాష్, దంతులవారు రమేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు. నాయకులు పోతన్న యాదవ్ మాజీ ఎంపీటీసీ ,శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ, కిషన్ పటేల్ ,ప్రేమ్ నాథ్ రెడ్డి, ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ ,తాటివార్ రమేష్,కోరి పోతన్న,జీవన్, దేవోజీ భూమేశ్ ఎంపీటీసీ ,మోహన్ యాదవ్,బత్తినోళ్ళ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

అన్నిదానాలకంటే-అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 సంవత్సరంలో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 322వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు కీ శే గొడిసెల రోషిని పుట్టినరోజు సందర్భంగా వారి భార్త గొడిసెల ప్రేమ్ కుమార్ మరియు కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 322వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఉగాది పచ్చడి పంపిణీ చేసిన

కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమాల్ పూరి సుధాకర్

వాంకిడి ,మార్చి 30,సూర్య మేజర్ న్యూస్

వాంకిడి మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమాల్ పూరి సుధాకర్ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమాల్ పూరి సుధాకర్ మాట్లాడుతూ, ఉగాది పచ్చడిలో కలిగే ఆరు రుచులు మన జీవితంలో ఎదురయ్యే అనుభవాలను సూచిస్తాయని, శుభం, శోకం, చేదు, తీపి, కారం, పులుపు అన్ని సమతుల్యంగా ఉండటమే నిజమైన జీవన సాఫల్యమని అన్నారు. ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని అందించాలని, కొత్త సంవత్సరంలో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దీపక్ ముందే , విలాస్ కోబ్రాగడే, శ్యామ్ రావు, సందీప్, గ్రామ పెద్దలు పాల్గొని ఉత్సాహంగా ఉగాదిని జరుపుకున్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు

కడెం,మార్చి 30,సూర్య మేజర్ న్యూస్

శనివారం రోజున వెలువడిన రుక్మాపూర్ రాష్ట్ర సైనిక్, గురుకుల ఫలితాల్లో కడెం మండలం లింగాపూర్ గ్రామంలోని శాంతినికేతన్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ నిశిత విజయ్ కుమార్, ప్రిన్సిపల్ పద్మాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలువడిన ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర జాబితాలో నస్పురి వెంకటేశ్వర్, రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించడం జరిగింది అని అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో రాజ శేఖర్ 9 వ ర్యాంక్, రాథోడ్ లోకేష్ 11వ ర్యాంక్,కుంసోత్ దీపక్ 12 వ ర్యాంక్, రితీష్ నాయక్ 22 వ ర్యాంక్, 94 వ ర్యాంక్ మాలవత్ కిషోర్ , గుండా అనిరుధ్ 135 వ ర్యాంక్, చోలే ఆయుష్ 208 వ ర్యాంక్, బొమ్మ మహాశ్రీ 222 వ ర్యాంక్, క్రిష్ణ రాజ్ 266 వ ర్యాంక్, కే సాత్విక్ 469వ ర్యాంక్‌లు మొత్తంగా 11 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. లింగాపూర్ గ్రామం నుండి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామ ప్రజలు అభినందించారు.

గ్రూప్ 1 ర్యాంకుల ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ భార్య బరీరా ఫరీద్

నిర్మల్ మార్చి 30, సూర్య మేజర్ న్యూస్.

టీజీపీఎస్సీ ఆదివారం విడుదల చేసిన గ్రూప్-1 పరీక్ష జనరల్ ర్యాంకింగ్‌లో నిర్మల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ భార్య బరీరా ఫరీద్, రాష్ట్రస్థాయిలో 68 వ ర్యాంకును (బిసి ఈ కేటగిరీలో మొదటి ర్యాంకు) సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాగా బరీరా ఫరీద్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీని పూర్తి చేశారు. సివిల్ సర్వీసెస్‌కు

సన్నద్ధమవుతున్నా ఫరీద్ 2022 లో సివిల్స్ లో ఇంటర్వ్యూ వరకు వెళ్ళింది. హైదరాబాద్‌కు చెందిన షేక్ ఫరీరుద్దీన్, షమీన్ ఉన్నిసాల కూతురు బరీరా ఫరీద్. బరీరా ఫరీద్ తండ్రి భారత వాయుసేనలో రిటైర్డ్ ఉద్యోగి. ఏడుగురు సంతానంలో బరీర ఫరీద్ అందరిలో చిన్నది. గ్రూప్ -1 ర్యాంకింగ్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు బరీర ఫరీద్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని
సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా పాలనాధికారి రాజర్షి షా

ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" స్వయం ఉపాధి పథకాలకు జిల్లాలోని ఎస్సీ.ఎస్టీ,బిసి, మైనార్టీ బీ.సీ,ఈ.బీ.సీ(ఈ.డబ్ల్యూ.ఎస్), చెందిన నిరుద్యోగ యువతీ/ యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రుణం పొందవచ్చని అన్నారు. 50 వేల రూపాయల లోపు విలువ చేసే యూనిట్‌కు 100 శాతం సబ్సిడీ వర్తిస్తుందని, లక్ష రూపాయల లోపు యూనిట్ కు 90 శాతం సబ్సిడీ, 2 లక్షల యూనిట్ కు 80 శాతం సబ్సిడీ, 4 లక్షల వరకు విలువ చేసే యూనిట్ కు 70 శాతం సబ్సిడీ వర్తిస్తుందని వివరించారు.అభ్యర్థులు వ్యవసాయేతర పథకాలకు సంబంధించిన యూనిట్ల స్థాపనకై 21-55 ఏళ్ళ వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 ఏళ్ళ వయసు కలిగిఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నట్లయితే కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల లోపు ఉన్న వారు అర్హులని,బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా ఉండాలన్నారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు,పాన్ కార్డు,కుల,ఆదాయధృవీకరణ పత్రాలు, విధ్యార్హతలు,బ్యాంక్ ఖాతా ప్రతులనుతప్పనిసరిగా జత పర్చాలని, ఆసక్తి గల యువతీ, యువకులు https://tgobmmsnew.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో 2025 ఏప్రిల్ 5 వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తుకు ఆధార్ కార్డు,పాన్ కార్డు, కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు,విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసిసంబంధిత మండల ఎంపిడిఓ,మున్సిపల్ కార్యాలయాలలో అందజేయాలన్నారు.ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజలకు మోదీ మరింత చేరువ
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు.

బెల్లంపల్లి, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్:

భారతదేశ ప్రజలకు మన్ కీ బాత్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ మరింత చేరువయ్యారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా నెన్నెల మండల అధ్యక్షులు అంగళి శేఖర్,210 బూత్ అధ్యక్షులు లింగంపల్లి మహేష్ అధ్యక్షతన ఘన్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్

వీక్షించుట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో అక్టోబర్ 3న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని అప్పటి నుండి ప్రతినెల చివరి ఆదివారం ఆల్ ఇండియా రేడియోలో ప్రసారమవుతుందని అన్నారు. ఆ నెలలో జరిగిన అంశాలు భారతీయులు సాధించిన విజయాలను ప్రధాని మోదీ ప్రజలతో పంచుకుంటారని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ ఇప్పుప్పుడు లడ్డు గురించి మోదీ ప్రశాంగించారు.ఈ కార్యక్రమాన్ని ప్రతినెలచివరి ఆదివారం ప్రసారం అవుతుంది ఇది 23 జాతీయ భాషలు 31 మాండలికాలు అన్ని కేంద్రాల ద్వారా ఆకాశవాణి ప్రసారం చేస్తుందని ఇంగ్లీష్ సహా 11 అంతర్జాతీయ భాషల్లో ఇది ప్రసారమవుతుందని తెలిపారు. సామాన్యులతో అనుసంధానానికి ప్రజల్లోని భావాలను తెలుసుకునేందుకు మోదీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ మేందు సంతోష్,గ్రామం ప్రజలు గడ్డం వంశీ,శంకర్,స్వామి,రాజేష్,మహేష్,పవన్,బానేష్, హనుమంతు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తైక్వాండో
అసోసియేషన్ నుండి అమ్ముల భూషణ్‌కు గుర్తింపునిస్తూ
జిల్లా ఇన్చార్జిగా నియామకం

నిర్మల్ మార్చి 30, సూర్య మేజర్ న్యూస్.

తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ నుండి అమ్ముల భూషణ్‌కు

గుర్తింపు మరియు అధికారం తక్షణమే అమల్లోకి వచ్చే విధంగా నిర్మల్ జిల్లా కు టైక్వాండో కు సంబంధించిన కార్యకలాపాలకు జిల్లా ఇన్చార్జిగా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ నిర్మల్ జిల్లా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ యొక్క నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో టైక్వాండో యొక్క కార్యకలాపాలు మరియు నిర్వహణకు పర్యవేక్షించడానికి అమ్ముల భూషణ్ ను టైక్వాండో కు అందించిన సహకారాన్ని సేవలను సముచితంగా గుర్తించి తదుపరి నిర్మల్ జిల్లాలో కార్యకలాపాలను సంబంధిత తెలంగాణ అసోసియేషన్ తరపున జిల్లా కార్యకలాపాలకు సంబంధించిన తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ తరపున జిల్లా క్రీడా అధికారాలు మరియు ఇతర సంబంధిత కార్యకలాపాలతో అనుసంధానం చేయడానికి కూడిన అతను బాధ్యత వహిస్తారు తెలంగాణ అసోసియేషన్ సూచించిన మరియు నిర్దేశించిన ప్రవర్తన విధానంతో ఆయన ప్రస్తుతం పాత్రలో మరియు అతని బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ ఏ ప్రవీణ్ కుమార్.

ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

ముస్లిం సోదరులకు అతి పెద్ద పండుగ రంజాన్. రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపడతారని, అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని, అల్లా దీవెనలతో సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.పండుగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది కళారత్న పురస్కారం అందుకున్న శ్రీ హర్ష
- చదువులో రాణిస్తూనే కళలపై మక్కువ
- తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది

నిర్మల్ మార్చి 30, సూర్య మేజర్ న్యూస్.

2023-24 విద్యా సంవత్సరములో ప్రతిభను ప్రదర్శించి 13 సంవత్సరాలకే పదవ తరగతి 10 జిపిఏ తో నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ స్కూల్ లో విద్యనభ్యసించి ఉత్తీర్ణత సాధించిన బిజ్జారపు శ్రీహర్ష చిన్ననాటినుండే చదువుతోపాటు నటన, కళలు వంటి వాటిపై తనకున్న మక్కువతో అటు పాఠశాలలోనూ మరోవైపు అతి చిన్న వయసులోనే సవ సమాజ నిర్మాణంలో కళారంగానికి సేవలందిస్తున్న శ్రీహర్ష ప్రతిభను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలతోపాటు గుర్తింపు పొందిన కళారంగానికి సంబంధించిన పలు రంగాల వ్యవస్థాపకులు శ్రీహర్ష ప్రతిభను గుర్తించి పురస్కారాలతో పాటు సన్మాన సత్కారాలు అందుకుంటున్న తరుణంలో ఆదివారం ఉగాది కళారత్న పురస్కారానికి ఎంపిక చేశారు. అలా తనలో దాగివున్న ప్రతిభను చాటుతూ తల్లిదండ్రుల ప్రొద్భళం, ఉపాధ్యాయుల సహాయ సహకారాలు తోడై భగవంతుని ఆశీస్సులతో ఈ విజయం స్వంతం అయ్యింది. అందుకుగాను ఉగాది నూతనసంవత్సరం ఉగాది రాష్ట్రస్థాయి కళారత్న పురస్కారాలు -2025 అవార్డును వెన్నెల డ్యాన్స్ అకాడమీ వారు షాలువాతో సత్కరించి సన్మానపత్రం బహుకరించారు.

ఏఐసిడబ్ల్యూఎఫ్ ఆఫీస్ బేరర్ గా అల్లి రాజేందర్

మందమర్రి, మార్చ్ 30, సూర్య మేజర్ న్యూస్

ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యూఎఫ్) ఆఫీస్ బేరర్ గా మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ నియమకమయ్యారు. జార?ండ్ రాష్ట్రం రాంచీ లో గత మూడు రోజులుగా నిర్వహించిన మహాసభలకు సింగరేణి నుండి 30 మంది సిఐటియూ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహా సభలలో ఆఫీస్ బేరర్ లను ఎన్నుకోగా, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ని ఉపాధ్యక్షుడిగా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు కమిటీ సభ్యుడు మంద నరసింహారావు ను కార్యదర్శిగా, యూనియన్ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ ను ఆఫీస్ బేరర్ గా నియమితులయ్యారు. వీరితోపాటు మరో

ఎనిమిది మందికి సైతం వర్కింగ్ కమిటీలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వీరి నాయకత్వంలో యూనియన్ నిర్మాణం పెంచే విధంగా కమిటీ పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మందమర్రి బ్రాంచ్ నుండి అల్లి రాజేందర్ ను ఏఐసిడబ్ల్యూఎఫ్ ఆఫీస్ బేరర్ గా ఎన్నుకున్నందుకు ఫెడరేషన్ కమిటీకి, సిఐటియూ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రాంచ్ నుంచి ప్రతినిధికి ఫెడరేషన్ లో మంచి అవకాశం కల్పించడం హర్షనీయమని హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అల్లి రాజేందర్ మరింత ఉన్నత స్థానానికి ఎదిగి, యూనియన్ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అల్లి రాజేందర్ కు బ్రాంచ్ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

ఓంకార్ ఆశ్రమాన్ని దర్శించుకున్న ఎస్ఐ

చింతలమానేపల్లి, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్

మండలం కర్జవెల్లి గ్రామంలోని ఓంకార్ ఆశ్రమంలో గల రాధాకృష్ణులను ఉగాది తెలుగు సంవత్సరం సందర్భంగా చింతలమానేపల్లి ఎస్ ఐ ఇస్లావత్ నరేష్ దర్శించుకున్నారు. ఓంకార

ఆశ్రమంలో ప్రతమ వార్షికోత్సవం, గీతా యజ్ఞం అలాగే శ్రీరామనవమి మహోత్సవం ఏప్రిల్ 4 నుండి 6 వరకు కార్యక్రమాలు ఉన్నందున ఈ కార్యక్రమముకు వేద పండితులు బి. శ్రీధర్ శర్మ మందమర్రి వాస్తవ్యులు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపన్యాసించు మహాత్ములు, భక్త బృందం పెద్ద ఎత్తున వస్తునందున ఎస్ఐ కి ఓంకార్ ఆశ్రమ కర్జవెల్లి ఆలయ కమిటీ బృందం కార్యక్రమాలకు ఆహ్వానిస్తూ పలు సూచనలు చేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఓంకార్ ఆశ్రమంలో పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా నిర్వహించే మూడు రోజుల కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎస్ ఐ అన్నారు. ఓంకార్ ఆశ్రమం ఆలయ కమిటీ-భక్త బృందం ఎస్ ఐ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా ఉగాది వేడుకలు

గుడిహత్నూర్, మార్చి 30, మేజర్ సూర్య న్యూస్:

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలవారు ఆదివారం ఉగాది

పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధతో ఘనంగా ఉగాది జరుపుకున్నారు. రైతులు వ్యవసాయ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆరకలతో తొలి దుక్కులు దున్నారు. ప్రజలు పిండి వంటలు, షడ్రుచులు ఉగాది పచ్చడితో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లోఅర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు.

పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఉగాది పచ్చడి పంపిణి

జన్నారం, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్ :

తెలుగు వారి ఉగాది పండుగను పురస్కరించుకొని పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం లో ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంనకు ముందు వేద పండితుల చేత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్

వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బినవేణి రాజన్న యాదవ్, ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, యాదగిరి కృష్ణా రావు, బినవేణి గంగన్న యాదవ్, ప్రశాంత్, సత్యం, ముద్రకోల రవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు భూమారావు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద పటిష్ట

బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

ఆదిలాబాద్, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్

సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానాన్ని సందర్శించరు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ఈద్గా మైదానం, మరియు మసీదులలో ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో దాదాపు 250 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆదివారం రాత్రి నుండి పటిష్ట బందోబస్తు ప్రక్రియ మొదలవుతుందని, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఉండాలని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అయన వెంట ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కరుణాకర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మహేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన-ప్రెస్ క్లబ్

చింతలమానేపల్లి, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్

మండల ఎస్ఐ ఇస్లావత్ నరేష్ ను ప్రెస్ క్లబ్ బృందం ఉగాది (తెలుగు సంవత్సరం) సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు (జనం సాక్షి) సత్పూతి తిరుపతి ఆదివారం మాట్లాడుతూ

నూతనంగా ఏర్పాటైన మండలంలో ఇప్పటివరకు మీడియాకు ప్రెస్ క్లబ్ లేనందున ప్రెస్ క్లబ్ ఏర్పాటు కు మీ సహాయ సహకారాలు అందించాలని కోరడంతో దానికి ఎస్ఐ స్పందించి నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈనాడు మహేష్, ఆంధ్రజ్యోతి- హరి, ఆంధ్రప్రభ- చంద్రశేఖర్, ప్రజా పక్షం- శంకర్, నవ తెలంగాణ- సదాశివ్, నమస్తే తెలంగాణ -కిరణ్, దిశ- విజయ్, మన తెలంగాణ- మహేష్, విశాలాంధ్ర- సాయి కృష్ణ, సూర్య- లక్ష్మణ్ ఉన్నారు.

ప్రైవేట్ వ్యక్తులకు వాహనాలు ఆపే అధికారం లేదు

ఎవరైనా ఆపితే కఠిన చర్యలు

..... డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్, మార్చి 30, సూర్య మెజార్ న్యూస్ :

వాహనాల తనిఖీ సందర్భంలో ఏ శాఖ అధికారైనా స్వయంగా తానే వాహన తనిఖీలు, వాహన ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించాలని

ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఏ శాఖకు సంబంధించిన వ్యక్తులు ఆ శాఖకు సంబంధించిన అధికారులు, శాఖ సిబ్బంది మాత్రమే వాహనాల తనిఖీలకు కానీ,వాహన ధ్రువపత్రాల తనిఖీకి ,పరిశీలించాలని, జరిమానాలు విధించడానికి, ప్రైవేటు డ్రైవర్ల కు, వ్యక్తులకు వాహనాలు ఆపడానికి, తనిఖీకి అనుమతులు ఉండవని పేర్కొన్నారు. శనివారం బోరజ్ చెక్పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న ఒక ఎంవిఐ అధికారి ప్రైవేట్ డ్రైవర్ యుగంధర్ ప్రైవేటు వ్యక్తి వాహనాలు ఆపి ధ్రువపత్రాల అడగ్గా హైవే పెట్రోల్ గమనించి జైనథ్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదు చేయబడిందని, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చెక్పోస్టుల నందు, టోల్ ప్లాజా ల నందు ప్రైవేటు వ్యక్తులు, అధికారుల ప్రైవేట్ డ్రైవర్లు వాహనాల ఆపడానికి, తనిఖీకి, అనుమతులు ఉండవని తెలిపారు. గతంలో బోరజ్ చెక్పోస్ట్ వద్ద గత జిల్లా ఎస్పీ వాహనాన్ని ఆపిన కమర్షియల్ టాక్స్ అధికారులు నియమించుకున్న ప్రైవేట్ వ్యక్తులపై జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇకనుండి ఏ శాఖ అధికారికి సంబంధించిన ప్రైవేటు వ్యక్తులు అనధికారంగా వాహనాలు ఆపిన, తనిఖీలకు పాల్పడిన వారిపై మరియు సంబంధిత అధికారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారని ఆదిలాబాద్ డిఎస్పి తెలిపారు.

గత ప్రభుత్వంలో నిలిపివేసిన

పట్టాలు తిరిగి ఇవ్వాలి

- ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించాలి - పట్టాలు తిరిగి ఇవ్వకుంటే క్యాంప్ కార్యాలయం ముట్టడి - ఎంసిపిఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

బెల్లంపల్లి, మార్చి 30, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వేంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎన్నికల ముందు హడావుడి చేసి బెల్లంపల్లి పటంలోని 34 వార్డ్ లలో కొంతమందికి మాత్రమే పట్టాలు అందించినారు. ఇంకా కొంతమంది రెక్కడితే గాని డొక్కాదని నిరుపేదలు

ఎంతో మంది బ్యాంకులలో డిడి ల పేరిట వేయి రూపాయల నుండి, 30 వేల వరకు డబ్బులు కట్టినారు. డబ్బులు కట్టిన చాలామంది నిరుపేద కుటుంబానికి చెందిన వారే పట్టాలు వస్తాయో రావో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా బెల్లంపల్లి నియోజకవర్గ ఓట్లతో గెలిచిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లిలోని 34 వార్డులలో బ్యాంకులలో డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ఎవరైతే ఢిడి లు కట్టారో వారందరని కలుపుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

అఖండ హరి నామ్ సప్తాహ పోస్టర్ విడుదల

గుడిహత్నూర్ మార్చి 30 మేజర్ సూర్య న్యూస్ :

మండల కేంద్రంలోని శివాలయ మందిర కమిటీ అధ్యక్షులు ధరమ్ పాల్ సెట్ ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తాహ పోస్టర్ విడుదల చేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ గురువారం ఉదయం నుండి వారం రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయి, నలుమూలల నుండి వచ్చే భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుంది. ఈ

కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు లాందడే శ్రీరామ్ కేంద్రే మాధవ్ ,గిత్తె వామన్ పటేల్, చాటే సంబాజి , సిర్సట్ సంజీవ్ తదిరులు పాల్గొన్నారు.